


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 23, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే
# విజయం

- కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేందుకే భట్టి పాదయాత్ర..
- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

నకిరేకల్ నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ తోనే సాధ్యం. 100శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోస్యం చెప్పారు. 'టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎర్రటి ఎండను, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరిట వంద రోజుల్లో 1150 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కి ముందుగా నా శుభాకాంక్షలు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఎర్రటి ఎండలో నడవడం వల్ల వడదెబ్బకు గురై అస్వస్థత చెందిన భట్టి గారిని పరామర్శించడానికి రావడం జరిగింది. తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలుసు. ఆ కలలు నెరవేర్చడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర నూటికి నూరు శాతం విజయవంతం కావాలని కోరుకుంటున్న'...అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నకిరేకల్ మండలం కేతేపల్లిలో భట్టి విక్రమార్క విశ్రాంతి తీసుకున్న ప్రాంగణంలో భట్టితో కలిసి విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ...

సీఎం కేసీఆర్ మాయ మాటలతో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రజలకు నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ తోనే సాధ్యం. 100శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని వ్యక్తి కేసీఆర్.. తెలంగాణ అమరవీరుల విషయంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా అమలు చేయని కెసిఆర్‌కు రానున్న ఎన్నికలలో పరాజయం తప్పదని ఘాటుగా మిగతా 2లో..



## అలిసిన మనసుకు
# ఆశీర్వచనం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు మహంకాళి అమ్మవారి ఆలయ వేద పండితుల దీవెనలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా యావత్ తెలంగాణను కాలినడకన చుట్టేస్తున్న సీఎల్పీ నేత, మధిర హ్యాట్రిక్ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తీవ్రమైన ఎండలకు ఆరోగ్యం దెబ్బతిని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. మండే ఎండల్లో విశ్రాంతి లేకుండా కాలినడకన 1150. కిలోమీటర్ల దూరం పాదయాత్ర చెయ్యడంతో భట్టి విక్రమార్క తీవ్రంగా అలసిపోయారు. అలసిపోయి విశ్రాంతి తీసుకుంటున్న అయనను సతీమణి మల్లు నందిని, కుమారుడు దగ్గరుండి పరిచర్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ ను అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యంగా సాగుతున్న భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌కు అన్ని జిల్లాల్లోనూ మంచి స్పందన లభించిన విషయంతెలిసిందే. మిగతా 2లో..



## అమరవీరుల త్యాగం
# మరువలేనిది

- అమరవీరుల త్యాగ ఫలమే నేడు బంగారు తెలంగాణ
- అమరవీరుల కలలు,నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో నెరవేరుతుంది
- జెడ్పీ చైర్మన్ కమల్ రాజు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్

2 లో

## ఇల్లు లేని పేదవారికి
# ఇల్లు, స్థలం ఇవ్వాలి

- గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి ఐదు లక్షల పెంచాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం పది లక్షలు ఇవ్వాలి
- నియోజకవర్గానికి 5 వేల ఇల్లు మంజూరు చేయాలి
- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, జూన్ 22, కెరటం న్యూస్

జిల్లాలోని ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం మార్గదర్శ కాలు ప్రకటించిందని, 2022లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, సంవత్సరకాలం పూర్తి కావస్తుందని డబుల్ బెడ్ రూమ్‌కు ప్రత్యామ్నాయంగా గృహలక్ష్మి పథకాలను కెసిఆర్ ప్రకటించారని అన్నారు. ఎన్నికలు మిగతా 2లో..



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే
# విజయం

(మొదటిపేజీ తరువాయి..)

స్పందించారు. ఇచ్చిన వాగ్దానాలు హామీలు అమలు చేయకుండా దగా చేసిన కేసీఆంను తెలంగాణ ప్రజలు క్షమించరని మండిపడ్డారు. చేరికల సమయంలో మా మధ్య సీట్లు ఒప్పందం లేదు... కేసీఆర్ ఓటమే లక్ష్యం గా ఐక్యతతో పని చేస్తామన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ లో చేరిక విషయమై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరిని తీసుకోవాలో.. వద్దో నేను చెప్పే వ్యక్తిని కాదని అన్నారు.

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తున్నామని అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆస్వస్థత గురైన భట్టి విక్రమార్క గారికి డిహైడ్రేషన్ కావడం వల్ల వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని చేసిన సూచన మేరకు పాదయాత్రకు రెండు మూడు రోజులు విరామం ఇవ్వాలని ఒత్తిడి చేశానని అన్నారు. భట్టి విక్రమార్క ఆరోగ్యం కోలుకున్న తర్వాత సూర్యాపేటలో పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యం అందరిది. అందుకోసం ఐక్యంగా పనిచేసి అధికారంలోకి తెస్తామన్నారు.

## అమరవీరుల త్యాగం
# మరువలేనిది

వనం నాగయ్య, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు జరుపుకుంటున్న అమరుల సంస్మరణ తెలంగాణ వ్యాప్తంగా పల్లెపల్లెనా పట్టణాలు నగరాల్లో విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి హైద్రాబాద్ లోని అమరుల స్మారక చిహ్నం ప్రారంభం కార్యక్రమం లో బాగంగా బుధవారం ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ అమరవీరుల త్యాగం మరువలేనిది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి త్యాగం మరువలేనిది అని అన్నారు, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి సంహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతం, సీపీ విష్ణు వారియర్, అడిషనల్ కలెక్టర్ మధుసూధన్ గారు, అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలత గారు, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా గారు, సీఈఓ అప్పారావు, డిప్యూటీ సీఎం చంద్రశేఖర్, గౌరవ జెడ్పీటీసీ సభ్యులు, వివిధ హెూదాల్లో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదవారికి
# ఇల్లు, స్థలం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

దగ్గర పడుతున్న క్రమంలో మార్గదర్శకాలు ఇచ్చారని, ప్రభుత్వం లబ్ధిదారులకు ఈ పథకాన్ని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం కేవలం నాలుగు లక్షల మందికి వర్తించేలాగా ఉందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు వేలు ఇస్తామని ప్రకటించారని, ఇది ఏమాత్రం సరిపోదని కనీసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5000 ఇండ్లు మొదటి దశలో ఇవ్వాలన్నారు. దరఖాస్తులు స్వీకరించాలని అందులో కనీసం 5000 మందికి ఇవ్వాలని, ఈ పథకాన్ని దశలవారీగా అమలు చేయాలని, ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చే దాకా ఈ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలు కొంత ఇబ్బందికరంగా ఉన్నాయని, ఈ పథకంలో మూడు లక్షల రూపాయలు ప్రకటించారని, ఈ పథకంలో పూర్తి సబ్సిడీ అని ప్రకటించారని దాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పథకాలలో కొంత డబ్బులు కట్టే పరిస్థితి ఉండేదని తెలిపారు. 100 శాతం సబ్సిడీ ప్రకటించారని సంతోషమని అన్నారు. అయితే 3 లక్షల రూపాయలతో ప్రభుత్వం చెప్పే నమూనాతో డబుల్ బెడ్రూం ఇల్లు సాధ్యమయ్యే పని కాదని అన్నారు. ఏమీ లేని పేదవాడు సొంత ఆస్తి గాని ఎటువంటి ఆస్తిగా లేని వాడు ఇల్లు కట్టుకోవాలంటే 3 లక్షలతో సాధ్యమేనా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా అట్టహాసంగా, ఆర్భాటంగా డబుల్ బెడ్ రూములకు ఐదున్నర లక్షలు కేటాయిస్తేనే గతంలో ఇండ్లు పూర్తి చేయలేకపోయారని కట్టిన ఇండ్లు కూడా నాసిరకంగా ఉన్నాయని అన్నారు. 3 లక్షల్లో ఇల్లు సాధ్యం కాదని అర్థమైంది అన్నారు. పైగా ప్రకటించిన నాటికి ఇప్పటికి ధరలను పోలిస్తే బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్, కూలీల ఖర్చు అన్నిటికీ 40 శాతం పెరిగిందన్నారు. ఈ 3 లక్షల పథకం విజయవంతం కాదు అని అన్నారు. పది కాలాలపాటు ఇల్లు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా బిజేపీ ప్రభుత్వం గతంలో పేదలకు ఇల్లు కట్టిస్తామని ప్రకటించారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు కట్టిస్తామని, జిల్లాలో ఏ ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఆరోపించారు. అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చేదాకా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని అన్నారు. మొత్తం 15 లక్షలు ఉంటే తప్ప రెండు పడకల ఇల్లు నాణ్యతతో నిర్మాణం అవుతుందని అన్నారు. వీటిపై సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సడలించి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3 వేలు కాకుండా 5 వేలు ఇవ్వాలని, కలెక్టర్ నిర్వహిస్తారని తెలిపారని అది సంతోషమని అన్నారు. కలెక్టర్ తో పాటు ఇన్చార్జి మంత్రితో కలిసి లబ్ధిదారులు ఎంపిక చేయాలని అంటున్నారని, పైరవీకార్లకు, దళారులకు, రాజకీయ ప్రయోజనాలు కాకుండా రాజకీయ నాయకులు జోక్యం చేసుకోకుండా పారదర్శకంగా అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. మూడు లక్షలు కూడా 5 దఫాలుగా ఇస్తామని చెప్తున్నారని, ఇచ్చే మూడు లక్షలు ఐదు దఫాలు అంటే పేదవాడు ఇల్లు ఎలా కట్టుకోవాలని, ఒక బిల్లు ముందే ఇవ్వాలని, ప్రారంభించాక రెండో బిల్లివ్వాలని, ఇల్లు కట్టిన తర్వాత బిల్ అంటే సాధ్యమయ్యే పని కాదని, ఐదు దఫాలు కాకుండా మూడు దఫాలుగా ఇచ్చే విధంగా చూడాలని, అది కూడా పనిచేసిన తర్వాతనే అధికారులు పర్యవేక్షణలో డబ్బులు ఇవ్వాలనే నిబంధన సరైంది కాదని, ఈ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం చుట్టుపక్కల ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయని, ఖమ్మంలో బతుకుతెరువు కోసం వచ్చిన వారు చాలామంది ఉన్నారని, వారు ఇంటి అద్దెలు కట్టలేక చాలామంది పేదలు ఉన్నారని, గ్రామాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వచ్చారని, అలాంటి వారికి సొంత స్థలాలు ఇచ్చి ఈ పథకం కింద ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. శివాయిగూడం రెవిన్యూ పరిధిలోని ఇందిరమ్మ సెకండ్, త్రీ లో సుమారు 3500 మందికి పట్టాలిచ్చి ఉన్నారని వారు ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఈ పథకం కింద వారికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో ఇల్లు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి ఇళ్ల స్థలం ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. వీటిపై సీపీఎం ఆధ్వర్యంలో ఇటీవల ఖమ్మం తాశీసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వేలాది దరఖాస్తులు వారికి అందజేయడం జరిగిందన్నారు. దరఖాస్తులు పరిశీలించి ఖమ్మం చుట్టుపక్కల రఘునాధపాలెం, వెలుగుమట్ల, ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని నిరుపేదలకు స్థలాలు ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఈ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగరానికి 5 వేల సరిపోవని, కనీసం 10 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా మంత్రి జోక్యం చేసుకొని మూడు లక్షలు కాకుండా ఐదు లక్షలు ,కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి గృహాలు నిర్మాణ చేసుకునే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటాలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఈ నిబంధన సడలించి పేదవారికి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఇటీవల ఖమ్మం నగరంలో పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, వారికి కూడా ఈ పథకం వర్తించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా పట్టాలు ఇచ్చిన వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ గృహలక్ష్మి పథకంలో కూడా స్లాబ్ కాక ముందే అమౌంట్ ఇవ్వాలని, గతంలో ఇందిరమ్మ ఇల్లు లాగా అప్పులు చేసి ఇల్లు అమ్ముకునే పరిస్థితి రాకుండా చూడాలని, ముందుగా ఇస్తే పేదలకు ఉపయోగ ఉంటుందని ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, ఖమ్మం నియోజకవర్గ నాయకులు ఎస్కే మీరా సాహెబ్, రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు.

## అలిసిన మనసుకు
# ఆశీర్వచనం

(మొదటిపేజీ తరువాయి..)

ఈ క్రమంలోనే అన్ని జిల్లాల నుండి కాంగ్రెస్ ముఖ్య నేతలు శిబిరం వద్దకు వచ్చి పరామర్శిస్తున్నారు. గురువారం.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోగ్యం కుదుట పడాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ఆశీర్వచనం అందించిన మహంకాళి అమ్మవారి దేవాలయం పండితులు భట్టి విక్రమార్కను ఆశీర్వదించారు.







## ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

వనం నాగయ్య, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, బానోతు రమేష్,పల్లి ఉపేందర్, రవీందర్‌ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నయాం నిజాం దోరను తరిమి కొట్టి సోనియమ్మ కలలు గాన్న బంగారు తెలంగాణను నిర్మించుకుందామని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాస్వామ్య బద్ద పాలనకు కృషి చేసి,ప్రతి ఒక్కరు కేసిఆర్ చేసిన మోసాలను పసిగట్టలని గుర్తు చేశారు. రాష్ట్రంలో రానున్నది మంచి రోజులే అని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అధైర్య పడవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పోట్ల కిరణ్ లింగయ్య ఎంపీటీసీ పాపా నాయక్ తిమ్మకపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు ఎన్‌యస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సుమన్ రాజు చందు వంశీ పాల్గొన్నారు.



## అమరుల స్థూపాన్ని సందర్శించిన తాతా మధుసూదన్, సండ్ర

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరించుకొని నేడు హైదరాబాద్ మహానగరంలో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రారంభిస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూదన్ గారు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారితో కలిసి సందర్శించారు. తెలంగాణ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచే విధంగా అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నిర్ణయంతో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసుకోవడం పట్ల తెలంగాణ బిడ్డగా తాను ఎంతగానో గర్విస్తున్నానని అమరవీరుల స్మారక నిర్మాణం పట్ల ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు హర్షాన్ని వ్యక్తం చేశారు..

# దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది వేడుకలా?

- ఇచ్చిన హామీలు అమలేది
- ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు
- వేల కోట్ల ప్రజా దనం వృధా
- మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంత్ రావు
- నగర కాంగ్రెస్ ఆధ్యర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనం వృధా చేస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు మండిపడ్డారు. ఏఐసీసీ, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఖమ్మం నగరంలో చర్చి కాంపౌండ్ సెంటర్లో బీఆర్ఎస్ చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ పార్లమెంటు సభ్యులు వీహెచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునిత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను దగా చేసిన బీఆర్ఎస్ కు దశాబ్ది ఉత్సవాలు చేసే అర్హత లేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుండి తెలంగాణను దగా చేస్తుందని విమర్శించారు. ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చకుండా ఉత్సవాలు చేసుకోవడం సిగ్గు చేటని ఆరోపించారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు చేసుకుంటుందని వేలకోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు.అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు వీహెచ్ మాట్లాడుతూ..తొమ్మిది ఎండ్లల్లో తెలంగాణ ఏం సాధించిందని ఉత్సవాలు చేస్తున్నారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేయలేదని, ఫీజ్ రియంబర్స్మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు రైతు రుణమాఫీ, ముస్లిం, గిరిజన రిజర్వేషన్ లు ఇవ్వన్ని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి ఆత్మలు నేడు ఎంత గానో ఘోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సమయంలో పోలీస్ లకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. దిష్టి బొమ్మ దహనం చేయకుండా పోలీస్ లు భారీగా మోహరించి నిరసన కారులను అడ్డుకు న్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు,కార్పొరేటర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు,జిల్లా మైనారిటీ అధ్యక్షులు మూజహిద్ హుస్సేన్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గడ్డికొప్పుల ఆనందరావు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అబ్బాస్ బెగ్, నగర సేవాదల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, డివిజన్ అధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు, దాసరి పూర్ణచంద్రరావు, కళంగి కనకరాజు,దొడ్డ ప్రవీణ్, సయ్యద్ మహమూద్,కొర్ని శేఖర్, చలపతి, మూజహిద్, వీరయ్య గౌడ్, షేక్ వసీం,కామా అశోక్, బోజెడ్ల సత్యనారాయణ, కొలికపొంగు రమేష్,షేక్ రజి, పాష, నూకారపు వెంకటేశ్వర్లు, దారమల్ల భాస్కర్, సాదే శంకర్, గడ్డం వెంకటయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు, నసీర్ పాష,భీమా రెడ్డి రమేష్,ఇబ్రహీం, గోపి నాయక్,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, కొంటేముక్కుల నాగేశ్వరావుగారు, కిలారు వెంకట రమణ, పాపయ్య, గోవర్ధన్,బొడ తావుర్య, కృష్ణ, అనిల్, రమణ, నరేష్, ఆలస్యం సూరయ్య, శ్యామ్ లాల్, రియాజ్, నిఖిల్, యశ్వంత్,నాని,తదీ తరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ క్విజ్ పోటీని సద్వినియోగం చేసుకోవాలి

- పీసీసి సభ్యులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మహిళా కార్యవర్గ సమావేశం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నిరుద్యగ యువత, ఆసక్తి కలిగిన విద్యార్థులు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన మహిళా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సునితరావు మాట్లాడుతూ.. బూత్ మండల స్థాయిలో కమిటీల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో రాష్ట్రంలో దేశంలో మహిళా లపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళా సాదికారతకు ఎన్నో పథకాలు అమలు చేసిందని తెలిపారు. ప్రతి మహిళా కార్యకర్త కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల పై యువతలో మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో పాటు మహిళా మండల అధ్యక్షురాళ్ళకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యున్నతికి కృషి సల్పిందని, మహిళలు స్వయంగా ఎదగటానికి ఎన్నో పథకాలు చేసిందని మహిళా రిజర్వేషన్ అమలు పరచిందని ప్రతి మహిళ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళా రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్య క్షురాలు పగడాల మంజుల, ఏలూరి రజినీ, గుడిపుడి ఝాన్సీ, కామటాల రేణుక, దేవత దివ్య, పుష్ప, వినోధా, విజయలక్ష్మి అన్ని మండలాల మండల అధ్యక్షురాలు బ్లాక్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.





# మానవత్వం చాటిన కురువెళ్ల

- బర్త్ డే సందర్భంగా పేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగర ఆర్యవైశ్య ప్రముఖులు, సమాజ సేవకులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్ 49వ జన్మదిన సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 49 మంది నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఒక్కొక్కరికి 2500 రూపాయల విలువగల బియ్యం, నూనె, పప్పు, రవ్వ లాంటి ఇతర నిత్యవసర సరుకులు కలిపి మొత్తం 1,22,500 నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కురువెల్ల ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం వారు చేయుచున్న సేవ కార్యక్రమాలను మెచుకున్నారు. ఈ సందర్భంగా కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ను ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ తరపున ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహా సభ తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గొళ్ల రాధాకృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు తో పాటు కార్యవర్గం గుమ్మడవెల్లి శ్రీనివాస్, చారుగుండ్ల నరసింహమూర్తి, దేవకీ శ్రీనివాస్, మాశెట్టి వరప్రసాద్, రాయపూడి రవికుమార్, రాయపూడి జయ రాం, పాల్వాయి సీతయ్య, రాయపూడి బలరామమూర్తి, పాలవరపు శ్రీనివాస్ , బొమ్మిడి సునీల్, చెరుకూరి యుగంధర్, చారుగుండ్ల రవి, రంగా శ్రీనివాస్, బత్తిని నరసింహారావ, ఆత్మకూరు రామారావు , రాయపూడి జనార్దన్ గుప్తా, అనుమాల రమేష్, రంగా పురుషోత్తం, ఎర్రం రామకృష్ణ, కూరా శ్రీనివాస్, కందిబండ వేణుగోపాల్, చెన్నూరు సీతారాములు, బూర్లే ప్రసాదరావు, వేమిశెట్టి మోహన్ రావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో పొంగులేటి పర్యటన

కూసుమంచి, కెరటం న్యూస్

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రాజుపేట బజార్, కూసుమంచి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బజ్జూరి వెంకట రెడ్డి, సర్పంచ్ లు సూర్యనారాయణ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, భీష్మాచారి, సుధీర్ రెడ్డి, దామోదర్, చాట్ల సత్యనారాయణ, వీరా రెడ్డి, మల్సూర్, అభి, సుందర్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి

# సోనియమ్మ కలలు నిజం చేద్దాం

- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క
- భట్టి విక్రమార్కకు పరామర్శల వెల్లువ



వనం నాగయ్య, కెరటం న్యూస్

కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ పాలన కు చరమగీతం పాడి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కలలు లక్ష్యాలు నెరవేర్చడానికి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం వల్లనే ప్రజల జీవి తాలు మార్పు వస్తుందని గ్రహించిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ లోకి రావా లని తీసుకున్న నిర్ణయాన్ని సి ఎల్ పి పక్షాన స్వాగ తిస్తూ, ఆహ్వానిస్తున్నామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోనియా గాంధీ ఆశించిన తెలంగాణ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించా లని శ్రీనివాసరెడ్డిని ఆయన మిత్ర బృందాన్ని కోరు తున్నానన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉండటం వల్ల బుధవారం రోజున రేవంత్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లలేకపోయానని అన్నారు.

పాదయాత్రలో స్వల్ప అస్వస్థత గురైన విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శిం చడానికి వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో సమావేశం అయినా తర్వాత పార్టీలో చేరికలు, పాదయాత్ర ముగింపు సభ తేదీ ప్రకటన ఉంటుందన్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు భారీ బహిరంగసభలు ఉంటాయని తెలిపారు. ఖ మ్మం సభా ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని ప్రజలకు సందేశం, భరోసా ఇస్తామని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ ప్రజల ఆకాం క్షలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించే వారిని ఎఐసిసి చేసే సర్వే ఆధారంగా గెలిచే వారికే టికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడమే మా ఏకైక లక్ష్యం.. అదే మా ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు.

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేం దుకే భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజ లు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎర్రటి ఎండను, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరిట వంద రోజుల్లో 1150 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కి ముందుగా నా శుభాకాంక్షలు అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఎర్రటి ఎండలో నడవడం వల్ల వడదెబ్బకు గురై అస్వస్థత చెందిన భట్టి ని పరామర్శించడానికి రావడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలుసు. ఆ కలలు నెరవేర్చడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర నూటికి నూరు శాతం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు పొంగులేటి ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ మాయ మాటలతో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రజలకు నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ తోనే సాధ్యం. 100శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని వ్యక్తి కేసీఆర్.. తెలంగాణ అమరవీరుల విషయంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా అమలు చేయని కెసిఆర్ కు షాక్ తపగపదన్నారు.

# అమరవీరుల త్యాగం మరువలేనిది

- మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల మహోద్యమం
- తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ప్రెస్‌క్లబ్ నుండి జర్నలిస్టుల భారీ ర్యాలీ
- అమరవీరులకు ఘన నివాళులు



ఖమ్మం, జూన్ 22, కెరటం న్యూస్

తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్టులు అలుపెరుగని పోరాటం సాగించారని టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన సమరంలో అమరులైన వారి త్యాగస్ఫూర్తి నిరూపమానమని కొనియాడారు. టీ యూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బు ధవారం తెలంగాణ అమరవీరులకు నివాళులు అ ర్పించేందుకు జర్నలిస్టులు ఖమ్మంలో ప్రెస్‌క్లబ్ నుండి అమరవీరుల స్తూపం వరకూ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీయూడ బ్ల్యూజే (టీజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ సీమాంధ్ర ప్రభుత్వం పోలీసులతో అణచివేస్తున్న సమయంలో యావత్ తెలంగాణ జర్నలిస్టుల వేదిక 'తెలంగాణ జర్నలిస్టల ఫోరం' అయిందన్నారు. 'తెలంగాణ కోసమే తెలంగా ణ జర్నలిస్ట్'లు అనే సింగిల్ స్లోగన్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకూ ఉద్యమించామన్నారు.

ప్రత్యేక తెలంగాణే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమానికి వేగంగా అడుగులు పడ్డాయన్నారు. తెలంగాణ మీడి యా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ సారథ్యం లో, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఉద్యమాన్ని పరుగులు పెట్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం సాగిన ధర్మ పోరాటంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఉద్యమ పిడికిలిలా ఉద్యమంలో పాల్గొన్నదని ఆకుతోట ఆది నారాయణ అన్నారు. సరిగ్గా 22 ఏండ్ల కిందట తె లంగాణ పదాన్ని ఉచ్చరించలేని సమయంలో, తెలం గాణ గళమెత్తిన అనేకమంది ఉద్యమకారులను ఈ పోరాటంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ అనేక ని ర్బంధాలకు ఓర్చి ఉద్యమంలో ముందడుగు వేసింద న్నారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ వాదాన్ని ఎత్తు కుంటే జర్నలిస్టుల ఉద్యోగాలు ఊడతాయని తెలిసి కూడా 2001నుండి అనేక రకాలుగా జర్నలిస్టులు తమ స్వరాష్ట్రం కోసం పోరాటం కొనసాగించిన చరి త్ర ఎన్నటికీ మరువలేనిదన్నారు. అమరుల త్యాగా లతో స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు. వారి త్యాగం వెలకట్టలేనిదని ఆకుతోట ఆదినారాయణ కొనియా డారు. టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,మాజీ అధ్యక్షులు అడపాల నాగేందర్,ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు వనం నాగయ్య,రామిశెట్టి విజేత,టీఎస్.చక్రవర్తి, సహాయ కార్యదర్శి షేక్.జాని పాషా, వై.జగదీష్,అశోక్,ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యద ర్శులు గుద్దేటి రమేష్ బాబు,రాంబాబు, బిక్కు గోపి, యం.కోటేశ్వరరావు, పానకాలరావు,రమేష్, నరేష్, కాపర్తి.నరేందర్, మీడియా ఇంచార్జ్ పి.తిరుపతి రావు, ఎన్.వెంకటేశ్వర్లు, కుమార్, రోషిరెడ్డి, కె.రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యతను చాటుతాయి



■ కలెక్టర్ వీపీ.గౌతమ్

**ఖమ్మం, జూన్ 22:**

క్రీడలు ఐక్యతను చాటుతాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన ఒలింపిక్ పరుగును జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, తాను కూడా క్రీడా జ్యోతిని చేతబూని ఒలింపిక్ రన్‌లో భాగస్వాములయ్యారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యా%శీ%క్ బండ్ వరకు ఒలింపిక్ రన్ కొనసాగింది. విద్యార్థిని, విద్యార్థులు, క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. రన్ ముగింపు అనంతరం లకారం బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు దేశాల మధ్య వైషమ్యాలను తగ్గిస్తాయన్నారు. దేశాలుగా, మతాలుగా, భాషలుగా వేరుపడినప్పటికి, దేశాలను ఏకం చేయడానికి క్రీడలు ఒక సాధనంగా ఉపయోగపడతాయన్నారు. క్రీడలను ఒక వృత్తిగా తీసుకొని, కష్టపడి సక్సెస్ అయితే, అదే జీవనాధారం అవుతుందని ఆయన తెలిపారు. ఒలింపిక్స్ లో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్ లాంటి ఆటలు తీసుకుంటే, వ్యక్తిగతంగా ఒకే ఆటగాడు 5 నుండి 6 మెడల్స్ సాధించవచ్చని, ఈ దిశగా ప్రోత్సహించాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుండి స్ఫూర్తిని పొందాలని ఆయన తెలిపారు. ఒలింపిక్ రన్ ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి యం. పరంధామ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు క్రిస్టఫర్, రఘునందన్, ఎండి. మతీన్, సాంబమూర్తి, ఉప్పల్ రెడ్డి, జే. శ్రీనివాస్, ఆదర్శ్ కుమార్, కోచ్ లు, పిఇటి లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**నేలకొండపల్లి-కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రావణాసురుడి అవతారంతో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ ప్రసాదుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి, రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్నవి దశాబ్ది ఉత్సవాలు కావని ప్రభుత్వ ఆస్తులను లూటీ చేసే దగాకోరు ఉత్సవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్లు గడిచిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ కోసం అమరులైన విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగులు, రైతులు అనేకమంది పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ తెచ్చింది నేనే అని ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ ఉద్యోగులని పార్టీ కార్యకర్తల్లాగా మార్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి అమరవీరుల ఆశయాలను తుంగలో తొక్కుతూ కేవలం తన కుటుంబం కోసం, తన రాజకీయం కోసం పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల జీవితాలను ఫణంగా పెట్టారన్నారు. రానున్న కాలంలో రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కాంగ్రెస్ పార్టీ విశ్రమించదని అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సిఎల్పి నాయకులు మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలందరూ కూడా తెలంగాణ ఇచ్చినది సోనియా గాంధీ అని తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని కోరుకుంటున్నారన్నారు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగ్గా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లంకొండ శరత్, మామిడి వెంకన్న, ఖమ్మం రూరల్ మండల నాయకులు బోడ వెంకన్న, ఎర్రబోలు శ్రీనివాసరావు, కందుకూరి వెంకట్ నారాయణ, సురేష్ నాయక్, హరీష్, కూసుమంచి మండల నాయకులు కొండా శీను, దాసరి వెంకన్న, రమేష్, తిరుమలాయపాలెం నాయకులు ఉన్నం రాజశేఖర్, గుగ్గులోతు మోహన్, నాగేశ్వరరావు, పొట్ల కిరణ్, బత్తుల రమేష్, అజ్మీర సుమన్, నేలకొండపల్లి మండల నాయకులు మాజీ జెడ్పిటిసి కుక్కల సుజాత, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, ఏపూరి శ్రీనివాసరెడ్డి, లక్కం ఏడుకొండలు, దోసపాటి శేఖర్, రెడ్డిమల్ల బాబురెడ్డి, ఎస్సీ సెల్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల హనుమంతరావు, బీసీ సెల్ వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ షేక్ కాజామియా ఐఎన్టియుసి గోపి ఉపేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జిల్లపల్లి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్టపెంజర రవి, నాచేపల్లి మాజీ ఎంపీటీసీ మక్తల రామకృష్ణ, గోళ్ళ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కల నరేష్, బంజారా నాయకులు తేజావత్ శివాజీ, మాజీ సొసైటీ డైరెక్టర్ జగన్, పల్లెబోయిన లక్ష్మీనారాయణ, షేక్ శుబాన్, షేక్ మదర్ సాహెబ్, గండు జానయ్య, శ్రీరాములు, వినోద్, మీసా నాగేశ్వరరావు, శ్రీకాంత్, గరిడేపల్లి రామారావు, రాయబారపు గురవయ్య, మామిడి కృష్ణ, యాకూబ్, పొట్టపెంజర సుధాకర్, నరేష్, వుల్లోజి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సోదరి దొబ్బల సౌజన్య గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు..

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

■ ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ భాగం కిషన్ రావు

**నేలకొండపల్లి-కెరటం న్యూస్**

ఈనెల 25న కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో భాగం రంగయ్య మెమోరియల్ పాలి క్లినిక్ నందు ఖమ్మం మమత జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రెసిడెంట్ భాగం కిషన్ రావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వైద్య శిబిరంలో గుండె జబ్బులు, మెదడు, వెన్నుముక, నరాల వ్యాధులు, కిడ్నీ, మోకాళ్ళ మార్పిడి, కీలు మార్పిడి, సాధారణ వైద్య విభాగం, శస్త్ర చికిత్స విభాగాలలో అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కాన్పులు, స్త్రీ సంబంధిత వ్యాధులు, పిల్లల వైద్య విభాగం, కంటి సమస్యలు, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్ళ వంటి సమస్యలకు కూడా డాక్టర్లు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తారన్నారు. నేటి ఆధునిక సమాజంలో వస్తున్న వాతావరణ మార్పులు, ఆహార నియమాల నేపథ్యంలో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. వైద్యం అత్యంత ఖరీదైన నేటి పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించలేక పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేదలకు అండగా నిలిచి వారిని రోగాల బారి నుండి కాపాడాలనే సదుద్దేశంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని పల్లెల్లో పేదల ముంగిటకే తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

